## నిరాశ్రయులైన బాధితులకు అండగా నిలబడిన జనసేన నాయకులు పద్యాల వెంకటప్రసాద్



ప్రజాపాలన:కోడూరు-జనవరి 8: కోడూరు మండలం పోటుమీద గ్రామంలో ఉప్పాల నాగబాబు ఉప్పాల శేషగిరిరావు అనే ఇద్దరు కుటుంబాలు షార్ట్ సర్క్యూట్ వల్ల నిన్న రాత్రి పూర్తిగా కాలిపోయి బాధితులు కట్టుబట్టలతో నిరాశ్రయులైనారు విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పద్యాల వెంకటప్రసాద్ గ్రామంలో పర్యటించి బాధితులకు నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయాన్ని అందించి వారిని ఓదార్చారు ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు అప్పికట్ల వినోద్ ఆకునూరు లక్ష్మీ బాబు వంకాయల బాలక ృష్ణ నాగబాబు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్,ఆశవర్కర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ




చందర్లపాడు8జనవరి.ప్రజాపాలన:సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికుల దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయవలసింది గా కోరుతూ చందర్లపాడులో వీధులనుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు బిల్డింగ్ ముఠా ఆ టో ఆశ ఎలక్ట్రికల్ కార్మికులతో ర్యాలీ నిర్వ హించడం జరిగింది.అనంతరం డిప్యూటీ త హసిల్దారు కలిసి కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని హమాలి ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చే యాలని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ రద్దు చే సి పర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్లకు సీఎం హామీ ఇచ్చిన విధంగా 8వేల ఆరు వందల రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యా యం చేస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధానాన్ని సి ఐ టి యు జిల్లా నాయకు లు ఎన్ నాగేశ్వరరావు దుయ్యబట్టారు.ఈ దేశవ్యాప్త సమ్మె లో సిఐటియు నాయకులు వేల్పుల.ఏసోబు ఏఐటియుసి నాయకులు వేల్పుల శ్రీహరి నూకయ్య బిల్డింగ్ కార్మికులు చెన్నయ్య వెంకటేశ్వరరావు ఆశా వర్కర్లు ఈ శ్వరమ్మ రాణి సువర్ణ మధ్యాహ్న భోజన కా ర్మికులు షేక్ మౌలాలి ఈ స్వరూప సిహెచ్ రాజారావు ఎలక్ట్రికల్ కార్మికులు కే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం






ప్రజాపాలన:అవనిగడ్డ-జనవరి 8 కృష్ణా జిల్లా దివి తాలూకా అవనిగడ్డ మండలంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేస్తున్న కార్మిక సంఘాలు. కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు మరియు అనుబంధ సంస్థలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రెండు రోజుల సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా మొదటి రోజు సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఎల్ఐసి ఉద్యోగులు పోస్టల్ ఉద్యోగులు ఆశ వర్కర్లు వివిధ శాఖల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శీలం నారాయణరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ నిధులను రాష్ట్ర ప్రభుత్వం 900 కోట్ల రూపాయలు చంద్రన్న బీమా కింద పక్కదారి పట్టించి వాడుకుని భవన నిర్మాణ కార్మికుల రోడ్డున పడ్డ వేసిందని అలాగే భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా గాని పెన్షన్ గాని కార్మికులకు నిరుద్యోగ భృతి గాని అందించాల్సిన సంక్షేమ నిధిని పక్కదారి పట్టించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు అలాగే వివిధ శాఖల కార్మికుల ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా వాడుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు కార్మిక సంక్షేమం నిధులు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో వడ్రంగి కార్మిక సంఘం అధ్యక్షులు నలుకుర్తి ఏసుబాబు కైలా బసవ రావు తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు సిఐటియు నాయకులు యసం శ్రీనివాసరావు అన్నపరెడ్డి నాగేశ్వరావు ఎల్ఐసి యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ ఆశ వర్కర్స్ యూనియన్ బదుగు విజయ కుమారి అన్నపరెడ్డి నాగేశ్వరమ్మ శేష లక్ష్మి సుబ్బారావు నాగూర్ భాష సురేష్ బాబు సతీష్ సంఘ మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాన్సర్‌పై అవగాహనలో భాగంగా 5కే రన్




కంచికచర్ల8జనవరి.ప్రజాపాలన:కంచికచర్ల మండలంలో ఈ రోజు తాన ఫౌండేషన్ వారి అధ్వర్యంలో కాన్సర్ అవగాహన సదస్సు లో బాగంగా 5కే రన్ కార్యక్రమము నిర్వ హించారు.ఈకార్యక్రమంలో మంత్రివర్యులు కోల్లు రవీంద్ర, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, జడ్పిటిసి కోగంటి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, నన్నపనేని నరసింహారావు, తానా ఫౌండేష న్ చైర్మన్ మరియు నిర్వాహకులు,వివిధ క ళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

## జి.కొండూరు మండలంలో పందెంకు కాళ్ళు దువ్వుతున్న పందెం కోళ్లు







జి.కొండూరు:(ప్రజాపాలన):సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందెం రాయుళ్ల కోడి పందాలు నిర్వహించేటందుకు పందెం కోళ్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ పందెం కోడి పుంజులు పెంపక దారులు చెవుటూరు, వి న పా క , క ం ద ు ల పా డ ు , చె గి రె డ్డి పా డ ు , వెల్లటూరు,వెలగలేరు,కోడూరు, వెంకటాపురం తదితర గ్రామాల్లో వారి సొంత భూముల్లో, మామిడి తోటల్లో పందెం కోళ్లను పందెంకు తయారుచేసే విధానంలో కోడి పుంజులు పెంపకదారులు కోడి పుంజలను సక్రమంగా పెంచేటందుకు ఇద్దరు కూలీల ను సైతం ఏర్పాటు చేయించి,పందెం కోళ్ళుకు బాదం పప్పు,జీడిపప్పు, రాగులు,సజ్జలు,జొన్నలు, తదితర పుష్టి కరమైన ఆహారంను అందిస్తూ పందెం కోళ్ళు విక్రయిం చేటందుకు పందెం కోళ్ళు పెంచుతుండటం విశేషం. పందెం కోళ్లు 46 రకాలు,పలు జాతులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో కాకి,డేగ నెమలి,కాకి డేగ, కాకి నెమలి,సితూ, పర్ల,శవల,కొక్కిరాయ్, తెల్ల డేగ,కౌజు, మైల,పోలా,పింగళి,నల్ల బోర, ఎర్రపాడ,,అబ్రసు, ముంగిస,గెలువ,తదితర రంగు,రంగుల జాతి కోళ్లను పెంపకదారులు కోడిపుంజులను పెంచుతున్నారు. ఒక్కొక్క కోడిపుంజు 5వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు పుంజుల ధరలను నిర్ణయిస్తూ పెంపకందారులు పుంజలను పెంచుతుండటం,విక్రయిస్తుండటం పరిపాటిగా మారింది.మండలంలో కొందరు ఈ పందెం కోళ్ళను రాజకీయ నాయకులు సైతం కోళ్లను పెంచుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆర్థికంగా విరాజల్లుతున్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 14వ తేదీ నుండి సంక్రాంతి నెల 12 పట్టడంతో ప్రతి గ్రామంలోనూ కోడిపందాలు జోరుగా సాగుతునే వున్నాయి.స్థానిక పోలీసులు మాత్రం చూసి చూడనట్టు మిన్న కుండటంతో పందెం రాయిళ్ళుకు, కోడి పుంజుల పందెం నిర్వాహకులకు పట్ట పగ్గాలు లేకుండా పోయాయి. పందెంకు కోడి పుంజులు కాళ్లు దువ్వుతుండటం తో కోడి పందెం రాయిళ్లు ఊవిళ్ళుతున్నారు.ప్రతి సంవత్సరం ఈ కోడిపందాలతో అనేక కోడిపుంజులు నెల కోరుగుచుండగా లక్షలాది రూపాయలు పోగొట్టుకొని అనేకమంది అప్పులపాలవుతున్నారు.మరికొందరు పందెంల్లో గెలుపొందుతూ ఆర్థికంగా బలపడుతున్నారు.ఏది,ఏమైనా ఈ కోడి పందాలు చట్టరీత్యా నేరం అయినప్పటికీ కోడిపందెం రాయిళ్ళు చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా ఆనందం కోసం,ఉత్సాహం కోసం పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ పద్దతులను అమలు పరుస్తుండటం విశేషం.

## సర్వస్వం కోల్పోయిన బాధితులకు సహాయం చేసి ఆదుకున్న సింహాద్రి రమేష్ బాబు



ప్రజాపాలన:కోడూరు-జనవరి 8 అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం పోటుమీద గ్రామంలో ఉప్పాల శ్రీనివాసరావు,నాగబాబు కుటుంబాలు కలిసి ఉండే రెండు ఇళ్ళు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్తో నిన్న రాత్రి 10గంటల సమయంలో పూర్తిగా కాలిపోవడంతో ఆ రెండు కుటుంబాలవారు తమ సర్వంశ్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు ఈ విషయం తెలుసుకున్న అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించి వారికి కట్టుకోవడానికి బట్టలు తినడానికి నిత్యవసర సరుకులు మరియు 5000/- చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో వైసిపి కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి కడవకొల్లు నరసింహారావు గారు వైసిపి క ృష్ణాజిల్లా కార్యదర్శి పూత బోయిన చినవెంకటేశ్వరరావు మండల కన్వీనర్ పరిసే మాధవరావు యూత్ కన్వీనర్ యాదవ రెడ్డి సత్యనారాయణ కోడూరు టౌన్ కన్వీనర్ బడే గంగాధర్ మండల బూత్ కన్వీనర్ గరికిపాటి ప్రసాద్ గ్రామ కన్వీనర్ కడవకొల్లు నాగమల్లేశ్వరరావు కడవకొల్లు పూర్ణచంద్ర రావు వంకాయల రామక ృష్ణ పాల్గొన్నారు.

## అమ్మనాన్న ఛారిటబుల్ ట్రస్ట్‌లో దంత వైద్య శిబిరం



నరసరావుపేట, ప్రజాపాలన : ఆరోగ్యంగా ఉంటేనే చదువుకో గలరని పట్నంలో గుంటూరు రోడ్ లోని స్మైల్ డెంటల్ క్లినిక్ డాక్టర్ శివ నారాయణ అన్నారు. పట్నంలోని ప్రకాష్ నగర్ నందు నరసరావుపేట అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్వేజనా సుఖినోభవంతు ఆశ్రమ నందు మంగళవారం ఆశ్రమంలోని పిల్లలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నారాయణ ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉంటే విద్య బాగా నేర్చుకోగలుగుతారన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే పళ్ళు శుభ్రంగా ఉంచుకోవాలి, రోజు రెండు పూటల బ్రష్ చేసుకోవడం వల్ల దంతాలు చిగుళ్ళు గట్టి పడటమే కాకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న పిల్లలు పెద్ద పెద్ద డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లుగా ఎదిగారని అదేవిధంగా నేను కూడా గవర్నమెంట్ స్కూల్ నందు చదివి నేను డాక్టర్‌ను అయ్యానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పలపాడు చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ గెల్లి మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో తమ పిల్లలను చూసుకోవటమే కష్టమైన రోజుల్లో వేరొకరి పిల్లల్ని చూడటం అంటే ఎంతో కష్టంతో కూడుకున్నదని, ఇందుకు ట్రస్ట్ వారిని అభినందించాలని అన్నారు. పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరొక ముఖ్య అతిథి ప్రకాష్ నగర్ లోని తిలక్ స్కూల్ హెడ్ మాస్టర్ నరసింహారావు మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలి అంటే క్రమశిక్షణ ముఖ్యమన్నారు. ఆ విధంగా పెరిగిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి నాని నాని సౌండ్స్ అధినేత మస్తాన్‌రావు దంపతులు విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కందుల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేయాలి

అనంతపురం :'జాతీయ ఆస్పత్రుల మదింపు మండలి (ఎన్ఏబీహెచ్) బ ృందం త్వరలో వస్తోంది. అన్ని విధాలుగా చికిత్స అందించేలా అంకితభావం పని చేయాలని' ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఉప ఆర్ఎంవో డాక్టర్ విజయమ్మ సూచించారు. సోమవారం ఆస్పత్రి సభా మందిరంలో హెడ్‌నర్సు, స్టాఫ్‌నర్సులకు ఒక్కరోజు కార్యశాల జరిగింది. ఆస్పత్రి మేనేజర్ శ్వేత కంప్యూటర్ స్లైడ్స్ ద్వారా ఏయే వార్డులో ఏం ఉండాలి. ప్రమాణాలను పాటించాల్సిన తీరు. వైద్య చికిత్స అందించాల్సిన వైనం. రికార్డుల నిర్వహణ, చికిత్స విధానం, కేసు షీటులో నమోదు చేయాల్సిన అంశాలపై విపులంగా తెలియజేశారు. డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ, రోగులకు అందించే చికిత్స ప్రమాణాల్లో 70 అంశాలు ఉన్నాయి. వీటిలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. అధ్యయనం చేయాలి. ఏ ఒక్కటీ విస్మరించకూడదు. అత్యవసర పరిస్థితిలో రోగులు ఆస్పత్రికి వస్తే నర్సులు ఏఏ వైద్యాన్ని అందించాలనే దానిపై వివరించారు. ఇదే క్రమంలో రోగి లక్షణాలన్నీ కేస్‌షీటులో నమోదు చేశారా లేదా అనేది కూడా చూడాలి. ఎన్ఏబీహెచ్ గుర్తింపు రావాలంటే రోగులకు అందించే చికిత్స ఎంతో కీలకమన్నారు. ఆ తర్వాత నర్సుల అనుమానాలను ఉప ఆర్ఎంవో, మేనేజర్ శ్వేత నివ ృత్తి చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న, ఎన్ఏబీహెచ్ ఇన్ఫెక్షన్ నియంత్రణ విభాగం స్టాఫ్‌నర్సులు రజియా సుల్తానా, శోభ పాల్గొన్నారు.

### జతకట్టి.. నృత్యంతో మేటి!

తిరుపతి:తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాసం ఆడిటోరియంలో మూడురోజుల పాటు జరగనున్న భారతదేశ ఆంగ్లభాషా పండితుల 63వ వార్షిక సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాత్రికి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎస్వీ సంగీత, న ృత్య కళాశాల, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎస్వీయూ విద్యార్థుల న ృత్య ప్రదర్శనలు భళా అనిపించాయి.

## సార్వత్రిక సమ్మెను మొదటిరోజు విజయవంతం చేసిన కార్మిక సంఘాలు




ప్రజాపాలన:అవనిగడ్డ-జనవరి 8 సి ఐ టి యు అనుబంధ కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అవనిగడ్డ ఎల్ఐసి కార్యాలయం పోస్టల్ కార్యాలయం కార్మిక సంఘాలు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశాయి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ నెరవేర్చాలని కోరుతూ సిఐటియు కార్మిక సంఘాలు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ సమ్మెకు మద్దతుగా వివిధ కార్మిక సంఘాలు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నాయి.

## కోడూరులో సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు



ప్రజాపాలన:కోడూరు-జనవరి 8 కోడూరు కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె లో భాగంగా కోడూరు లో వివిధ కార్మిక సంఘాలు సమ్మె నిర్వహించి కోడూరు ప్రధాన సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఆవుల బసవయ్య పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా వారి సంక్షేమం నిధులను వేరే కార్యక్రమాలకు వాడుకుంటున్నాయని కార్మికులకు మాత్రం ప్రమాద బీమా పెన్షన్ కళ్యాణ్ పథకం నిరుద్యోగ భ ృతి లాంటి ఒక పథకాన్ని కూడా అమలు చేయకుండా కార్మికులను నిలువునా మోసం చేస్తున్నాయని ఇకనైనా ఈ కార్మికుల సంక్షేమ నిధిని వారి సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని వేరే కార్యక్రమాలకు వాడుకున్న సంక్షేమ నిధిని తిరిగి కార్మిక సంక్షేమం నిధి లో జమ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు భవన నిర్మాణ కార్మికులు ఎల్ఐసి ఉద్యోగులు మరియు వివిధ కార్మిక వర్గాలు నాయకులు పాల్గొన్నారు.

## దాచేపల్లికి చెందిన రవి కుమార్‌కు బ్రహ్మానాయుడు కీర్తి పురస్కారం అవార్డు



దాచేపల్లి (ప్రజా పాలన): పల్నాడు వెనుకబాటు సమస్యలు, పరిష్కారాల ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం నవ్యాంధ్రప్రదేశ్ రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ,కవితల పోటీల లో దాచేపల్లి కి చెందిన ఎస్టీ పాఠశాల హెచ్.ఎం కోసూరి రవి కుమార్ , రాసిన "సజ్జలు జొన్నలు "అనే కవితకు, ఆయన చేస్తున్న సాహితీ సేవలకు అభినందిస్తూ ,ఆయనకు బ్రహ్మానాయుడు కీర్తి పురస్కారం అవార్డు అందిస్తున్నట్లు సి.హెచ్ క ృష్ణ ఆంజనేయులు, వై హెచ్ కె మోహన్ రావు, లు తెలిపారు. ఈ సందర్భంగా దాచేపల్లి లో ని మండల విద్యాశాఖ అధికారి శెట్టిపల్లి గోపాలరావు,పలువురు ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయునీలు ,సామాజిక కార్యకర్తలు రవికుమార్ అభినందించారు.

## అగ్రకులాలకు రిజర్వేషన్ కల్పించటం రాజ్యాంగం విరుద్ధం



నరసరావుపేట, ప్రజాపాలన : సామాజిక వివక్షత, అంటరాని తనాన్ని దృష్టిలో పెట్టుకుని నాడు రిజర్వేషన్స్ అమలులోకి వస్తే, నేటి ప్రధాని ఆర్థిక పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని అగ్ర కులాలకు 10శాతం రిజర్వేషన్స్‌ను కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని గుంటూరు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు గోదా జాన్‌పాల్ అన్నారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ వద్ద మంగళవారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జాన్‌పాల్ మాట్లాడుతూ ఓట్ల కోసం ఎన్నికల సమయంలో బిల్లు పెడతానని చెప్పిన మోడీ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. అగ్రకులాలలో ఉన్న నిజమైన పేదలకు కార్పోరేషన్స్ ద్వారా వాళ్ల అభివృద్ధికి దోహదపడాలే కానీ రిజర్వేషన్స్ అంటూ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుంచాల వెంకట్రావు, బాదుగున్నల శ్రీను, మహిళ నాయకురాలు మల్లెల అనీల, జాన్‌బి, జయరావు, ఆంజనేయులు, మాణిక్యరావు, బాజీ, అంకారావు, బుజ్జి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నిప్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

నరసరావుపేట, ప్రజాపాలన : ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జేఎన్.సురేష్‌కుమార్ అన్నారు. స్థానిక నిప్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురవాయపాలెంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 200 మంది గ్రామస్తులకు రక్త గ్రూపు నిర్ధారణ, బీపీ, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌బాబు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు తమ రక్త గ్రూపును తెలుసుకోవటం ద్వారా ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. ఈ శిబిరంలో కోటప్పకొండ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. కళాశాల యాజమాన్యం సుమారు 10వేలు విలువైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జి.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కె.హరిప్రసాద్, ఫార్మాడి విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ర్యాలీ

నరసరావుపేట, ప్రజాపాలన : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పట్టణ నిరుపేద సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కుందా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎన్టిఆర్ భరోసా క్రింద పింఛన్ ఇవ్వాలని, చిరువ్యాపారులకు జన్‌ధన్ పథకం క్రింద రుణాలు మంజూరు చేయాలని కోరారు. జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసుకొని అధికార ఆపార్టీ వారికే ఆదరణ పథకాలు ఇస్తున్నారన్నారు. అద్దె ఇళ్ళలో ఉంటున్న వారికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంజి సుధాకర్, బూదాల రాజశేఖర్, చెరుకూరి రమణమ్మ, మల్ల జయమ్మ, జంగాల దీనమ్మ, పోట్లూరి రమణమ్మ, పెండ్యాల యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు

నరసరావుపేట, ప్రజాపాలన : జాతీయ సేవా శిబిరం కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండలం ముత్తనపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు. జన్మభూమి పరిశీలకురాలు ఎమ్మెల్సీ సునీత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఎస్ఎస్ఎన్ కాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్ల సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎ.శారదదేవి, ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్‌లు పాల్గొన్నారు.

# శ్రీ రోహిణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

చిలకలూరిపేట: (ప్రజా పాలన) పట్టణంలోని గాంధీ పేట లో గల శ్రీ రోహిణి డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్%ఉ% కార్యదర్శి కె.వి కృష్ణా రావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టచ్ మహీంద్రా కంపెనీ, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, లతోపాటు మరో6 కంపెనీల వారు వస్తున్నారు. చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగులు గా ఉన్నా యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. తమ తమ సర్టిఫికెట్లను తీసుకొని ఉదయం 9 తమ కళాశాలలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ఐతం సుబ్బులుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్థిక సాయం



దాచేపల్లి ( ప్రజా పాలన): కేసానుపల్లి గ్రామ నివాసి ఐతం యాకోబు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంగా మరణించారు. ఆయన భార్య ఐతం సుబ్బులు కు 1.50 కేజిల బియ్యం , 2500 రూపాయలను, కేసానుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులైన నెల్లూరు రామకోటయ్య , శ్రీను ,మాజీ సర్పంచ్ నెల్లూరు వెంకటేశ్వర్లు ,ఎంపీటీసీ కోటయ్య , షేక్ జానయ్య పురం శెట్టి అంకులు, నెల్లూరు హనుమంతరావు చెట్టి పోగు దేవా ,శ్రీపతి యేసయ్య, లు ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ముత్యాలంపాడు గ్రామంలో 6వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం



దాచేపల్లి (ప్రజా పాలన) : మండలంలోని ముత్యాలంపాడు లో మంగళవారం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు , తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ,జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ శాఖ అధికారి తాత మోహన్ రావు అధ్యక్షతన వహించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలను ,ప్రజలకు ఏ విధంగా మన ముఖ్యమంత్రి అందిస్తున్న. అంశాలను ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకోవడం కోసమే, ఈ జన్మ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. దాచేపల్లి ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ . ప్రజలు కొన్ని మోసపూరితమైన సూచనలను అరికట్టాలని, బాల్యవివాహాల చట్టాలను ,బ్యాంకుల ద్వారా జరుగుతున్న మోసాలను, హెల్మెట్ ధరించకపోతే జరిగే నష్టాలను వివరించి, మీకు ఏ సమస్య వచ్చినా ముందుగా మేమున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు వివరించి, వారి యొక్క సమస్యలను తెలుసుకొని, అర్జీలు ను స్వీకరించారు. అర్హులైన వారికి చంద్రన్న బీమా చంద్రన్న సంక్రాంతి కానుకలు ,రేషన్ కార్డులు, ఒంటరి మహిళ పెన్షన్, లు ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ. శెట్టిపల్లి గోపాల్ రావు,ఎఈ విభూషణ్ , వ్యవసాయ శాఖ ఏవో రాజవరపు వెంకటేశ్వర్లు, ఆర్ఐ అంకారావు, విఆర్ఓ గిరి ,పంచాయతీ సెక్రెటరీ, వర్క్ ఇన్స్పెక్టర్ దేశాయ్, ఏపియమ్ ఉష, వెంకట్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "పేట" పట్టణాన్ని వెయ్యి కోట్లతో అభివ ృద్ధి చేశాం: మంత్రి పత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట :( ప్రజా పాలన) పట్టణంలోని 24, 25 వార్డులలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నూతన పింఛన్లు, గ ృహ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.చిలకలూరిపేటలో 24 వేల మంది నివాసించేలా గ ృహాలు నిర్మిస్తున్నామన్నారు.పట్టణాన్ని వెయ్యి కోట్లతో అభివ ృద్ధి చేశామన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ఏప్పుడు పేదలకు అండగా ఉంటుంది మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.వయస్సు తగ్గించి పింఛన్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్ర ఆదాయం పెంచి ఆ ఆదాయాన్ని పేదలకు పెంచాలన్నదే సీఎం ఉద్దేశ్యం అన్నారు.జగన్ అడ్డుకోకపోతే రాష్ట్రం ఇంకా అభివ ృద్ధి చెందేదని ఆయన తెలిపారు.వైకాపా వాళ్ళు కోర్టులో ఫిటిషన్‌లు పెట్టకుండా ఉంటే అగ్రిగోల్డ్ డబ్బులు ఏప్పుడో వచ్చేవి అని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మరల చంద్రబాబు సీఎం కావాలని అభిప్రాయ వ్యక్తం చేశారు.పేదవారు సంతోషంగా ఉండటమే చంద్రబాబు జీవిత ఆశయం మంత్రి పుల్లారావు అన్నారు ఈ కార్యక్రమంలో.వార్డ్ కౌన్సిలర్ లు టిడిపి నాయకులు మున్సిపల్ ఉద్యోగుల తో పాటు వివిధశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్మాణం పనులు గిన్నిస్ బుక్ నమోదు కావడంపై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకి,ముఖ్యమంత్రికి సీనియర్ నాయకుడు గరిమెళ్ళ అభినందనలు





జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరులో బుధవారం జిల్లా రైతు సంఘం నాయకుడు టీడీపీ సీనియర్ నాయకుడు గరిమెళ్ళ గోపాలరావు పత్రికాముఖంగా మాట్లాడుతూ, పోలవరం నిర్మాణపు పనులు కాంక్రీట్ పనుల్లో 24 గంటల్లో 32వేల 315 క్యూబిక్ మీటర్లు కాంక్రీటును పనులను నవయుగ కంపిణీ వారు నిర్వహించడంపై భారీనీటిపారుదల శాఖ మాత్యులు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి క ృష్ణాజిల్లా సీనియర్ టిడిపి నాయకుడు గరిమెళ్ళ గోపాలరారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గరిమెళ్ళ మాట్లాడుతూ పోలవరం నిర్మాణం గురించి కొందరు అవగాహన లేనివారు తెలుగుదేశం పార్టీని చులకనగా హేళన చేశారని,కానీ అలాంటి వారి మాటలు పట్టించుకోకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పట్టువదలని విక్రమార్కుడిలా ప్రతి సోమవరం పోలవరంగా మార్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ త్వరితగతిన పోలవరం నిర్మాణపు పనులు జరిగేటందుకు క ృషి చేస్తుండటం అభినందనీయమన్నారు. మొదటి నుండి తెలుగుదేశం పార్టీ పోలవరం ప్రాజెక్టు రైతుల ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్ట్ అని,రైతాంగానికి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ అని మొదటి నుంచి జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెబుతూ వచ్చారన్నారు. సగటున 1300 క్యూబిక్ మీటర్లు కాంక్రీట్ పనులు చేసి ప్రతి 15 నిమిషాలకు కాంక్రీట్ పనులు పర్యేక్షిస్తూ 24 గంటలలో 32వేల315 క్యూబిక్ మీటర్లు కాంక్రీట్ పనులను నవయుగ కంపినీ నిర్వాహకులు పనులు చేయడం చలిగాలుల సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదేశాలను సక్రమంగా అమలు పరచడం అభినందనీయమన్నారు.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిణీ చేసే విధానంలో సక్రమంగా పంపిణీ చేయనప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావులు అధైర్య పడకుండా రైతుల ప్రయోజనం కోసం, రాష్ట్ర అభివ ృద్ధి కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరిగేటందుకు క ృషి చేస్తూ, 2019 సంవత్సరంలో పోలవరం నీళ్లు ఇస్తానని చంద్రబాబు,దేవినేని ఉమామహేశ్వరరావులు ఉండటం ఎంతో ఆనందదాయకమన్నారు.గతంలో బొంబాయిలో ఒక ప్రాజెక్టు నిర్మాణం 24 గంటల్లో 24 వేల క్యూబిక్ మీటర్లు కాంక్రీట్ పనులు జరిగినట్లు గతంలో చూసి ఉన్నామని కానీ ఇప్పుడు ఏపీ రాష్ట్రంలో పోలవరం నిర్మాణ పనుల్లో జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 24 గంటల్లో 32,315 క్యూబిక్ మీటర్లు కాంక్రీట్ పనులు జరిగేటందుకు నవయగ కంపిని ద్వారా పోలవరం పనులు చేయించడం ఆ పనులు గిన్నిస్ బుక్ లో నమోదు కావడం అభినందనీయమన్నారు. చరిత్రలోఈ ఇద్దరు రైతుల గుండెల్లో అపరభగీరథులుగా మిగులుతారన్నారు.

# పట్టణంలో వైకాపా ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్రలో పాల్గోన్నండి



జగ్గయ్యపేట-08జనవరి19(ప్రజాపాలన):వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర బుధవారంతో శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో దిగ్విజయంగా పూర్తీ అవుతున్న సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు సామినేని వెంకట క ృష్ణప్రసాద్ అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సామినేని.ఉదయభాను నివాసం నుండి సంఘీభావ పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు.కావున వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు సంఘీభావ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు తన్నీరు.నాగేశ్వరరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మల.ప్రభాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల.వెంకటాచలం,తుమ్మేపల్లి.గోపాల్,నూకల.మల్లికార్జునరావు (రంగా),పఠాన్.ఫిరోజ్ ఖాన్,పగిడిపల్లి.సునీల్ కుమార్,పందుల.రోశయ్య,ఉదయభాను,బుల్లి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి సమస్యపై గ్యాస్,పెట్రోలియం ట్యాంకర్ల కార్మికుల సమ్మె

జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరు పరిధిలోని కట్టుబడిపాలెం,కొండపల్లి,ఐడియా పరిధిలోని హెచ్.పీ గ్యాస్ ట్యాంకర్లు, పెట్రోల్ ట్యాంకర్లు,ఇండియన్ గ్యాస్ ట్యాంకర్లో డ్రైవర్ గా పనిచేస్తున్న కార్మికులు పలు కంపెనీల నుండి గ్యాస్, పెట్రోలు దిగుమతి కి వెళ్లే లారీలు జి.కొండూరు మండలం పోలీస్ సిబ్బంది లారీలను జి.కొండూరులో నిలుపుదల చేస్తూ పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంగళవారం సుమారు 1000 మంది కార్మికులు పోలీసులతో రహదారి సమస్య లేకుండా మాకు న్యాయం చేయాలంటూ కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికుడు తమ్మిశెట్టి శివ మాట్లాడుతూ జి.కొండూరులో పోలీసులు మా వాహనాలను గంటల తరబడి నిలుపుదల చేస్తూ ఉద్యోగబాధ్యతలకు ఆటంకం కనబరుస్తున్నారని,ప్రతి ఆయిల్ ట్యాంకరి,గ్యాస్ లారీలను ఉదయం 6 గంటలకే బయలుదేరి వెళితే ఉదయం 10 గంటలకు లారీలను వదులుకున్నారని,అలాగే సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9గంటల వరకు వాహనాలను వదలకుండా పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమ్మిశె ట్టి శివ ఆవేదన చెందారు.రాత్రి 9 గంటలకు బయలుదేరి గుంటూరు, నరసరావుపేట వెళ్లి వచ్చేసరికి తెల్లవారు జామున అవుతుందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు ఇసుక టిప్పర్ లను,లారీ క్వారీ మెటల్ లారీలను రాజకీయ నాయకుల ముడుపులతో ఆ వాహనాలను పంపుతూ మా వాహనాలను నిలుపుదల చేస్తున్నారని కార్మికులు ఆవేదన చెందారు. రహదారిపై సమస్య పై మా వాహనాలకు సమస్య పరిష్కారం అయ్యే వరకు ధర్నా చేస్తామని అలాగే పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికులు నర్రె చెన్నారావు,గోడవల్లి రామక ృష్ణ,అప్పల నాయిడు అప్పలనాయుడు,వేణు ఎ. వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# కేసానుపల్లి గ్రామంలో 6వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం



దాచేపల్లి (ప్రజా పాలన) : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో మంగళవారం రోజున ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు , తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో క ృష్ణకుమారి అధ్యక్షతన వహించారు. క ృష్ణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలను ,ప్రజలకు ఏ విధంగా మన ముఖ్యమంత్రి అందిస్తున్న, అంశాలను ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకోవడం కోసమే ఈ జన్మ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారని ,తెలిపారు. కేసానుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులైన నెల్లూరి రామకోటయ్య , మాట్లాడుతూ గ్రామంలో మంచి అభివ ృద్ధి జరిగిందని, మన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మన ఊరికి సిసి రోడ్లు వేయించారని, ప్రజలకు మంచి నీరు చాలా అవసరమని, వాటికి గ్రామ ప్రజలు ఇబ్బంది పడకూడదని ,బోర్లు వేయించి, పైపులైన్లు వేయించారని, ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు కానీ ,వాటర్ ట్యాంక్ లు 2 కట్టించారని, అదేవిధంగా ఈ మండల ప్రజా పరిషత్ స్కూల్ బిల్డింగ్స్ కొత్తగా కట్టించారని, ఇల్లు లేని పేదవారికి స్థలాలు ఇచ్చారని, ఎన్టీఆర్ పథకం ద్వారా ఇల్లు కట్టించారని,అనేక విధాలుగా ఆయన మనకు అభివ ృద్ధి చేశారని, ఆ క ృతజ్ఞత మనం మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని రాబోయే 2019 ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో మన ఎమ్మెల్యే యరపతినేని గెలిపించుకోవాలని, వారు కోరారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను గురించి ,ప్రజలకు వివరించి ,వారి యొక్క సమస్యలను తెలుసుకొని అర్జీలు ను స్వీకరించారు. అర్హులైన వారికి చంద్రన్న బీమా, చంద్రన్న సంక్రాంతి కానుకలు ,రేషన్ కార్డులు, ఒంటరి మహిళ పెన్షన్, లు ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాంబాబు , పిట్టు విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ ఆదినారాయణ, ఏపీ ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ సాగర్ బాబు, ఆర్ఐ సునీత, వీఆర్వో ఆదినారాయణ ,పంచాయతీ సెక్రెటరీ మంగేశ్వర రావు, అంగన్వాడీ సూపర్వైజర్ ఆదిలక్ష్మి, నెల్లూరి వెంకటేశ్వర్లు, ఎం పి టి సి నెల్లూరి, పూర్ణమ్మ కోటయ్య, షేక్ జానయ్య, మాజీ సర్పంచులు వినుకొండ మాణిక్యరావు, సుధీర్ మురికిపూడి సర్వయ్య, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో దిగ్విజయంగా కార్మికుల సమ్మె

అమరావతి : కార్మిక సంఘాల పిలుపు మేరకు అమరావతిలో మంగళవారం ఆయా ప్రాంతాల్లో అఖిల భారత సమ్మెను నిర్వహించారు. కొల్లిపరలో గిరిజనులు సమ్మె చేపట్టారు. రేపల్లెలో, రాజధాని తుళ్ళూరులో కార్మికులు మానవహారం నిర్వహించారు. భట్టిప్రోలులో, దుగ్గిరాలలో, గుంటూరు సిటీలో సమ్మె దిగ్విజయంగా సాగింది. సత్తెనపల్లిలో బిఎస్ఎన్ఎల్ ఆఫీసుకు ఎదురుగా ధర్నా చేశారు. కాకుమాను మండలంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు సమ్మె సభలో ప్రసంగించారు. గుంటూరు రాజుపాలెంలో గద్దె ఉమా శ్రీ సమ్మె సభలో మాట్లాడారు. ముపాళ్ల మండలంలో, ఐ లాండ్ సెంటర్ లో, దాచేపల్లిలో, పిడుగురాళ్లలో, పెదకాకాని మండలంలో, ప్రత్తిపాడు, ఫిరంగిపురం, తెనాలి, మాచర్లలో సమ్మె విజయవంతంగా సాగింది. ఈ సమ్మెలో సిఐటియు, కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల నాయకులు, అంగన్వాడి, డ్వాక్రా యానిమేటర్లు, ఎఐటియుసి యూనియన్, వివిధ శాఖల కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, వివిధ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు.

# వామకుంట్ల గ్రామంలో జన్మభూమి - మా ఊరు



తిరువూరు 08 జనవరి 19 (ప్రజాపాలన)-తిరువూరుమండలం వామకుంట్ల గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న %ూజ ూ% కమీషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి.గద్దె వెంకటేశ్వరరావు,జడ్.పి.టి.సి. విజయ బిందు ,జడ్పిపి-కో అప్షన్ సభ్యులు పుష్పరాజ,యం.డి.ఓ.వెంకటరమణ, యం.ఆర్.ఓ. బుల్లిబాబు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,గ్రామ పెద్దలు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సిలికాన్ ఆంధ్ర హాస్పిటల్ నిర్వహించిన సేవలు



ప్రజాపాలన: జనవరి 8 ఘంటసాల మండలం కూచిపూడి లో సిలికాన్ ఆంధ్ర ఆస్పటల్ నిర్వహించిన సేవలను ఘంటసాల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆంధ్ర ఆస్పటల్ చైర్మన్ కూచిభట్ల ఆనంద్ కోరారు వారితో పాటు డాక్టర్ వేములపల్లి జగన్ మోహన్ రావు యూఎస్ ఏ సిలికాన్ ఆంధ్ర హాస్పిటల్ ఆర్గనైజ్ కే రమాదేవి క ృష్ణా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామక ృష్ణ పలువురు పాల్గొన్నారు అనంతరం అక్కడ ఉన్న జలధీశ్వరుని స్వామిని దర్శించుకున్నారు.

# కడపలో విజయవంతంగా దేశ వ్యాప్త సమ్మె

కడప : కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె మంగళవారం కడపలో విజయవంతంగా సాగింది. ఈ మేరకు కడప నగరంలో సిఐటియు బ్యాంకు, ఐఎమ్మెల్, మున్సిపల్, సహకార బ్యాంకు, ఉద్యోగ రంగాలు ఐక్య కార్యాచరణగా కడప నగరంలో భారీ ర్యాలీని నిర్వహించాయి. అనంతరం కడప నగరంలోని స్థానిక పాత కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బాలకాశి, ఐటిసి రాష్ట్ర కార్యదర్శి కొండలరావు, ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, కో ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మరో వైపు.. అంగన్వాడీ సమస్యలపై సంబేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంబేపల్లి అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా.. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా.. అట్లూరు మండలంలో అంగన్వాడీ టీచర్లు, వీఆర్ఏ లు, అఖిల భారత కేంద్ర కార్మిక సంఘాలు నిరసన నిర్వహించారు. పులివెందులలో కార్మికులంతా ధర్నా చేపట్టారు.

# స్కూల్ యాజమాన్య నిర్లక్ష్యానికి విద్యార్థి బలి

విజయవాడ : స్కూల్ యాజమాన్య నిర్లక్ష్యానికి విద్యార్థి బలైన ఘటన మంగళవారం కంచికచర్లలోని శ్రీ చైతన్య స్కూల్‌లో చోటు చేసుకుంది. కంచికచర్ల చైతన్య స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి శీలం నాగార్జున రెడ్డి (13) జాతీయ రహదారి పై నిర్వహిస్తున్న 5 కే రన్ ను చూసేందుకు స్కూల్ భవనాన్ని ఎక్కాడు. భవనంపైకి వెళ్తుండగా ఉపాధ్యాయులెవ్వరూ గమనించలేదు. భవనం పైకి ఎక్కిన విద్యార్థి 5 కే రన్ ను చూస్తూ ప్రమాదవశాత్తూ పై నుండి కింద పడి అక్కడికక్కడే మ ృతి చెందాడు. ఈ ఘటనపై విద్యార్థి బంధువులు మాట్లాడుతూ.. కనీస పర్యవేక్షణ లేని స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే నాగార్జున రెడ్డి మ ృతి చెందాడని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ మాట్లాడుతూ.. ఈ స్కూలుకు 7వ తరగతి వరకే పర్మిషన్ ఉందని, డివైఇఒ, ఎమ్ఇఒ కమిషన్ లకు కక్కుర్తిపడి అన్ అఫిషియల్ గా పర్మిషన్ ఇచ్చారని తెలిపింది. వీరిపై కలెక్టర్ చర్యలు తీసుకొని స్కూల్ పర్మిషన్‌ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా.. అధికారులు కంచికచర్ల శ్రీ చైతన్య స్కూల్‌ను సీజ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియాను పాఠశాల యాజమాన్యం ప్రకటించింది.

# గాజుల సందడి..!









హరివిల్లు వర్ణాలూ తారల తళుకులూ మంజులనాదాలూ కలగలిసి గలగల గాజులై... పెళ్లిగాజులై... గోరింట పండిన ఆ కొత్త పెళ్లికూతురి చేతుల్ని చుట్టుకుంటే ఆ అందం చూడతరమా... ఆ సోయగం వర్ణించతరమా... అటు సంప్రదాయం, ఇటు ఫ్యాషన్ కలగలిసిన ఆ డిజైనర్ పెళ్లి గాజుల గలగలలు ఓసారి విందామా..!

రంగురంగుల ఫ్యాన్సీ గాజుల్నీ రకరకాల బంగారు గాజుల్నీ వేసుకోవడం అంటే అమ్మాయిలకి ఎంతో ఇష్టం. బారసాల నుంచి పెద్దయ్యేవరకూ ఎన్నో గాజులు వేస్తుంటారు, తీస్తుంటారు. కానీ పెళ్లిగాజుల అందమే వేరు. అవి కేవలం చేతులకి అలంకారం మాత్రమే కాదు, వైవాహిక జీవితం హంసనావలాగ హాయిగా సాగిపోవాలని కోరుకుంటూ తొడుక్కునే చూడచక్కని అందాలే పెళ్లిగాజులు. ఏ అమ్మాయికైనా అవి ఎంతో ప్రత్యేకం. అందుకే మళ్లీమళ్లీ రాని ఆ మధుర ఘట్టంకోసం ఏరికోరి మరీ వాటిని ఎంచుకుని సెట్ చేసుకుంటోంది ఈ తరం. అయితే ఎంత డిజైనర్ గాజుల్ని సెట్ చేసుకున్నా వాటికీ ఓ లెక్క ఉంటుంది. సాధారణంగా మనదగ్గర అయితే అన్నీ కలిపి కుడిచేతికి 21, ఎడమ చేతికి 20 గాజులు ఉండేలా వేస్తారు. ఇవి ఎక్కువ కావచ్చు, తక్కువ కావచ్చు. మొత్తమ్మీద బేసిసంఖ్య ఉండేలా వేస్తారు. పైగా వాటిని పదహారు రోజుల పండగ వరకూ తీయకూడదు. అదే పంజాబీలయితే ఏడాది వరకూ వాటిని తీయకూడదట. వాళ్లు వేసుకునేవి ప్లాస్టిక్కుతో చేసినవి కాబట్టి రంగుపోతే అత్తగారు మళ్లీ రంగు వేయిస్తుందట. అయితే ఇటీవల ఉద్యోగరీత్యా కుదరకపోవడంతో వాటిల్లో ఐదూ ఏడూ... ఇలా కొన్ని మాత్రం ఉంచి మిగిలినవి తీసేస్తున్నారు. కానీ ఉత్తరాదినయినా దక్షిణాదినయినా పెళ్లికి అందరూ అంతే పద్ధతిగా చీరకి నప్పేలా చేతినిండుగా గాజుల్ని వేస్తున్నారన్నది ఎంత నిజమో, వాటిల్లోనూ మట్టిగాజుల్ని కలగలిపి వేస్తున్నారన్నదీ అంతే నిజం.

**మట్టిగాజుల సోయగం...**

చేతినిండుగా బంగారం, వజ్రాల గాజులు ఎన్ని వేసినా వాటిమధ్యలో అయినా మట్టిగాజుల గలగలలు ఉండాల్సిందే. ఎన్ని రకాల గాజులున్నా మట్టిగాజుల అందమే వేరు. విభిన్న లోహాలూ ప్లాస్టిక్, ఆక్రిలిక్... వంటి వాటితో కూడా రంగురంగుల్లో గాజుల్ని చేసినా అవన్నీ గాజుని కరిగించి, పోతపోసి చేసే ఆ గాజుల గలగలల ముందు వెలవెల పోవాల్సిందే. దక్షిణాది పెళ్లిళ్లలో ఇప్పటికీ ఈ గాజులదే హవా. అందునా ఇటీవల పెళ్లిచీరల్ని ప్రత్యేకంగా డిజైన్ చేయించుకుంటున్నారు. దాంతో వాటికి తగ్గట్లే మట్టిగాజులూ డిజైనర్ లుక్‌ని సొంతం చేసుకుంటున్నాయి. ఒకప్పుడు కేవలం రంగురంగుల్లో సాదాగానూ చమ్కీలు అద్దుకునీ మాత్రమే కనిపించే మట్టిగాజులు కూడా ఇప్పుడు ఎన్నో రాళ్ల సోయగాల్నీ అద్దుకుంటున్నాయి. రంగులరాళ్లూ, కుందన్లూ, ముత్యాలూ పొదిగి మరీ వీటిని తయారుచేస్తున్నారు. వీటికే బుట్టల్నీ వేలాడదీస్తున్నారు. చమ్కీల మెరుపులకు తోడుగా లోహపు బిందీల్నీ అద్దేస్తున్నారు. అచ్చంగా బంగారు గాజుల్ని తలపించేలా రకరకాల చెక్కుళ్లతోనూ సప్తవర్ణాలూ ఒకేగాజులో ఉండేలానూ కూడా చేసేస్తున్నారు. ఇక, రంగులకి వస్తే మనదగ్గర ఎరుపూ బంగారు లేదా ఆకుపచ్చా బంగారు వర్ణాల్ని కలగలపిన గాజుల్ని వేసుకోవడమే ఎంతోమంది శుభశకునంగా భావిస్తారు. బంగారుగాజుల్ని సంతానానికీ సంపదకీ అదృష్టానికీ చిహ్నంగా భావిస్తే, ఆకుపచ్చ రంగు అదృష్టానికీ సంతానానికీ మంచిదనీ ఎరుపు శక్తినీ సంపదనీ ఇస్తుందనీ నీలం రంగు వివేకాన్నీ నారింజ విజయానికీ తెలుపు కొత్తదనానికీ సంకేతమని చెబుతారు.

**గలగలల కలబోత..!**

అన్నీ మట్టిగాజులే కాకుండా కాస్త విభిన్నంగా ఉండాలనుకునేవాళ్లు లక్కతోనూ ఏనుగుదంతంతోనూ ప్లాస్టిక్‌తోనూ చేసిన రాజస్థానీ రాళ్లగాజుల్నీ తమ పెళ్లిగాజుల సెట్టులో జోడిస్తున్నారు. చీరలకి కచ్చితమైన మ్యాచింగ్ కోసం సిల్కుదారాలతో అల్లిన గాజుల్నీ జత చేస్తున్నారు కొందరు. ఇక, కెంపులూ పచ్చలూ ముత్యాలూ వజ్రాలూ పొదిగినవీ రకరకాల డిజైన్లలో చేయించుకున్న బంగారు గాజులూ కుందన్లూ అన్‌కట్ వజ్రాలతో చేసిన కంకణాలూ కూడా జోడించి వేసుకునే ముద్దుగుమ్మలు మరికొందరు. రంగురంగుల మీనాకారి వధూవరుల ఫొటోలనూ అతికించి మరీ రాళ్ల గాజుల్ని డిజైన్ చేయించుకునేవాళ్లూ ఉన్నారు. ఎవరి డిజైన్లు వాళ్లవే. ఏ గాజుల అందం వాటిదే. కానీ జీలకర్రాబెల్లంతో తలమీదా చెయ్యి పెట్టినప్పుడో, కొంగుముడి వేసుకుని చిటికెన వేలు పట్టుకుని సప్తపది వేస్తున్నప్పుడో, దోసిటనిండుగా పచ్చని తలంబ్రాలు పోస్తున్నప్పుడో చూడాలి కదా... ఆ పెళ్లి గాజుల అందాన్నీ.. ఆ గలగలల సంబరాన్నీ... ఎవరైనా ఎంతసేపైనా అలా చూస్తూ ఉండిపోవాల్సిందే మరి..!

# మారిన మాట

**కథ**



ఒక పెంకుటింటి అరుగుపై కూర్చుని తీపి బుందీ తింటున్నాడో పిల్లాడు. పొట్లంలో ఉన్నవి తినేసి ఖాళీ పొట్లం ఉండచుట్టి విసిరేశాడు. ఒక కాకి రివ్వున వచ్చి ఆ కాగితపు ఉండను ముక్కున కరుచుకుని వెళ్లి ఒక గోడపై వాలింది.

కాళ్లతో పొట్లాన్ని నొక్కిపట్టి ముక్కుతో విప్పింది. ఆశగా చూసింది. రెండు మిఠాయి పలుకులు కాగితానికి అంటుకుని మిగిలి ఉన్నాయి. ఆనందంతో తింటున్న కాకి కళ్లు పెద్దవయ్యాయి.

ఆ కాగితంలో బూరె తింటున్న కాకి చిత్రం చక్కగా గీసి ఉంది.

కాకి ఆశగా బొమ్మ కాకి నోట్లో బూరెను లాగింది. అది రాలేదు. మరోసారి ప్రయత్నించింది అమాయకంగా. దాని వాడి ముక్కు తగిలి కాకి చిత్రం కన్ను దగ్గర చిరిగింది.

ఇది నిజమైన బూరె కాదని తెలుసుకున్న కాకి నిరాశగా పొట్లం వదిలి ఎగిరిపోయింది.

ఇదంతా ఆ గోడ పక్కన చెట్టు మీదున్న ఓ కాకి చూసింది. కాకి తెలివి తక్కువతనానికి నవ్వుకోసాగింది. ఇంతలో వచ్చి వాలిన మరో కాకి ఆ నవ్వుకు కారణం అడిగింది కుతూహలంగా.

మొదటి కాకి వెర్రిబాగులతనాన్ని వర్ణించింది రెండో కాకి. ఉత్తుత్తి బూరె కోసం కాకి పాట్లు తలుచుకుని మళ్లీ నవ్వింది.

మూడో కాకి ఈ విషయం ఇంకో కాకికి చెప్పింది.

'అయినా కాకి నోట్లో బూరె ముక్క లాక్కోవడం తప్పు కదా' అంటూ ముగించింది. తన వర్ణనలో 'ఇది నిజం కాకి కాదు. కాగితంలో కాకి చిత్రం' అనే ముక్క చేర్చలేదు.

ఈ కాకి తన గూటికి చేరినప్పుడు తోటి కాకులతో ఈ సంఘటనను పంచుకుంది. 'తోటి కాకి నోట్లో బూరె ముక్క కోసం దాని కళ్లు పొడిచిందట కూడానూ' అంటూ మరో మాట చేర్చింది.

ఈ కాకులు ఎగిరి పక్క చెట్లకు వెళ్లినప్పుడు కనబడిన కాకులతో ఈ విషయమే చెప్పుకొన్నాయి.

వాటిలో ఓ కాకి అయితే 'కాకి కన్ను పొడిస్తే... పాపం! రక్తం కారిందట కూడానూ' అంటూ అత్యుత్సాహం ప్రదర్శించింది.

మరో కాకి ఇంకా కొంచెం ముందుకువెళ్లి 'ఆ గోడపై రక్తపు చారికలు చూశాను' అంటూ వాపోయింది.

మరో కాకి 'నేను ఆపడానికి ప్రయత్నిస్తే నన్నూ గాయపరచబోయింది' అంటూ చెప్పుకొని సానుభూతి పొందింది.

అలా అలా మాట మారుతూ కాకులన్నీ కలిసి మొదటి కాకిని రౌడీ కాకిగా ముద్రవేశాయి. దానికి దూరంగా ఉండాలని తీర్మానించాయి.

ఇవేమీ ఎరుగని మొదటి కాకి సాయంత్రం దాని గూటికి చేరి తోటి కాకుల్ని స్నేహంగా చూసింది.

అప్పటి దాకా గుసగుసలాడుతున్న కాకులు చప్పున మాటలు ఆపి ముభావంగా తలలు తిప్పుకొన్నాయి.

కాకికి ఏమీ అర్థం కాలేదు. రెండు రోజులుగా అన్ని కాకులు వెలివేసినట్టు దూరంగా మసలుతున్నాయి. తన తప్పు ఏమిటో తెలియక అది తల్లడిల్లింది.

'ఒక్కోసారి అంతే! మన ప్రమేయమేమీ లేకుండానే మనని సమాజం చెడ్డ వాళ్లని చేసేస్తుంది. నీలాపనిందలు, పుకార్ల మయమీ లోకం. మన మనసు మన తప్పు లేదని నిజాయితీగా జవాబు ఇస్తే బాధ పడక్కర్లేదు. సంతోషంగా కాలం గడపగలిగే మంచి మిత్రుడిని ఒక్కరిని ఎంచుకో చాలు. అలాంటి వందల మంది నీకెలా?' అంటూ ఓదార్చింది కొమ్మమీది కోయిలమ్మ.

వసంతం వచ్చిందంటూ కమ్మగా కూసింది. దిగులు తగ్గిన కాకి కోయిల కూతకు మురిసింది.

# మొదటి ఆకాశహర్మ్యం

**ఏడాదిలో పాతికసార్లు ఆ భవనంపై పిడుగులు పడ్డాయి. అయినా కొంచెం కూడా చెక్కు చెదరలేదు. వంద అంతస్థుల్లో నిర్మించిన మొదటి భవనం ఇదే. ఏటా 40 లక్షల మంది పర్యాటకులు ఆ భవనం ఎక్కడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో ఉన్న ఆ భవనం పేరు 'ఎంపైర్ స్టేట్ బిల్డింగ్'. ఆ విశేషాలు ఇవి.**



ప్రపంచంలో వంద అంతస్థుల్లో నిర్మించిన మొదటి భవనంగా ఎంపైర్ సైట్ బిల్డింగ్‌కు గుర్తింపు ఉంది. 1972 వరకు ప్రపంచంలో అతి ఎత్తైన భవనం ఇదే. 102 అంతస్థుల్లో ఉండే ఈ భవనం ఎత్తు 1250 అడుగులు. పైన ఉండే యాంటెనాతో కలుపుకుంటే 1454 అడుగులు ఉంటుంది. న్యూయార్క్ నగరంలోని మన్‌హట్టన్‌లో ఉన్న ఆ భవనం రాత్రుళ్లు విద్యుద్దీపాల కాంతుల్లో వెలిగిపోతూ ఉంటుంది.

410 రోజుల పాటు 3400 మంది వర్కర్లు శ్రమించి ఈ నిర్మాణం పూర్తి చేశారు. ఈ భవనాన్ని అధికారికంగా 1931 మే 1 న అప్పటి అమెరికా అధ్యక్షుడు హెర్బర్ట్ హూవెర్ ప్రారంభించారు.

గ్రౌండ్ ఫ్లోర్ నుంచి తీసుకుంటే పై అంతస్థు వరకు 1872 మెట్లు ఉన్నాయి. ఏటా ఈ భవనంలో పోటీలు సైతం నిర్వహిస్తుంటారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి 86వ అంతస్థు వరకు 1576 మెట్లను ఎవరు వేగంగా ఎక్కితే వారిని విజేతగా ప్రకటిస్తారు. ఈ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన పాల్ క్రేక్ పేరిట వరల్డ్ రికార్డు నమోదయి ఉంది. అతను 9 నిమిషాల 33 సెకన్లలో 86 అంతస్థులు ఎక్కేశాడు.

ఈ భవనానికి 6514 కిటికీలు ఉన్నాయి. 73 లిఫ్టులు ఎర్పాటు చేశారు. సరుకుల కోసం ప్రత్యేకంగా 7 ఏలివేటర్లు కేటాయించారు.

సగటున ఏడాదిలో 25 సార్లు ఈ భవనంపై పిడుగులు పడుతున్నాయి. ఒకసారి 24 నిమిషాల్లో 8 సార్లు పిడుగులు పడ్డాయి.

86, 102 అంతస్థుల్లో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా అబ్జర్వేషన్ డెస్కులు ఉంటాయి. ఇక్కడి నుంచి చూస్తే న్యూయార్క్ నగర అందాలు కట్టిపడేస్తాయి. ఆకాశం నిర్మలంగా ఉన్న సమయంలో ఈ భవనంపై నుంచి న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, కనెక్టికట్, మసాచుసెట్స్ రాష్ట్రాలను చూడొచ్చు.

రెండో ప్రపంచ యుద్ధం ముగుస్తున్న సమయంలో ఆర్మీ విమానమొకటి 79వ అంతస్థును ఢీకొట్టింది. పొగమంచు వల్ల భవనం కనిపించకపోవడంతో ఆ బాంబర్ భవనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 14మంది చనిపోయారు. రెండు అంతస్థుల్లో భవనం దెబ్బతింది.

భవనం పైఅంతస్థులో ప్రధాన టీవీ స్టేషన్ల, రేడియో స్టేషన్ల ప్రసార కార్యాలయాలున్నాయి.

ఈ భవనానికి మల్టి కలర్ ఫ్లడ్ లైట్స్‌ను అమర్చారు. ఈవెంట్స్‌కు తగినట్టుగా భవనం లైట్ల రంగులు మారుస్తుంటారు. వాలెంటైన్స్ డే రోజున ఎరుపు రంగు ఫ్లడ్‌లైట్ల కాంతులు కనువిందు చేస్తాయి.

ఈ భవనం హాలీవుడ్ సినిమాల్లోనూ ఎక్కువ కనిపించింది. ఇప్పటి వరకు ఇందులో 250 సినిమాలు షూటింగ్ జరుపుకున్నాయి. 'కింగ్ కాంగ్' సినిమాలో కనిపించేది ఈ భవనమే.

సగటున ఏడాదిలో 25 సార్లు ఈ భవనంపై పిడుగులు పడుతున్నాయి.

102 అంతస్థుల్లో ఉండే ఈ భవనం ఎత్తు 1250 అడుగులు. పైన ఉండే యాంటెనాతో కలుపుకుంటే 1454 అడుగులు ఉంటుంది.

ఇప్పటి వరకు ఇందులో 250 సినిమాలు షూటింగ్ జరుపుకున్నాయి.

## నాలుగు వార్డుల్లో 'జన్మభూమి- మా ఊరు'

ఆదోని: పట్టణంలో 7వ రోజు నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో బుధవారం 6, 34, 39, 41వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఆరో వార్డులో పురపాలక కమీషనర్ రామలింగేశ్వర్, వార్డు కౌన్సిలర్ వి. శ్రీలత పాల్గొని ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం గర్భిణిలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు బాలమ ృతంతో పాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు లక్ష్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్లు సత్యనారాయణ, రాంమూర్తి, సహాయ ఇంజనీర్లు రాజశేఖర్ రెడ్డి, మదన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భాజపా నాయకుల గృహ నిర్బంధం

ఆదోని : జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పర్యటన నేపథ్యంలో పలువురు భాజపా నాయకులను పోలీసులు గ ృహ నిర్బంధంలో ఉంచారు. మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్ జైన్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రామక ృష్ణ, ఓబీసీ సెల్ రాష్ట్ర కోశాధికారి శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులను వారి ఇళ్లల్లోనే నిర్బంధించి రక్షణ కల్పించారు. కాగా నిర్బంధంపై పార్టీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి మూర?ంగా వ్యవహరిస్తూ తమను అరెస్టు చేయటం సరైంది కాదన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో తెదేపా అవినీతిని కప్పిపుచ్చుకోలేదని.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సమ్మెతో నిరసన తెలిపిన కార్మికులు

ఆదోని : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపు మేరకు ఆదోని పట్టణంలో మంగళవారం ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ, వైఎస్సార్‌టీయూ, ఐఎఫ్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్యాంకులను మూయించారు. అక్కడి నుంచి తంతి, తపాలాశాఖ, జీవిత బీమా కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించారు. అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం భారీ ప్రదర్శనగా భీమాస్ కూడలికి చేరుకొని రాస్తా రోకో చేపట్టారు. ఈ సమ్మెలో ముఖ్య నాయకులు అజయ్‌బాబు, ఈరన్న, దేవ, గోపాల్ రెడ్డి, మల్లికార్జున, మహిళ కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

పగిడ్యాల: కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని రక్షించుకోవాలని ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు నూర్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం పగిడ్యాలలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బంద్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల దేశ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్మిక చట్ట సవరణలను ఆపాలని, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని చంద్రన్న బీమాకు సంబంధం లేకుండా అమలు చేయాలని కోరారు. అనంతరం ఆటోలను నిలిపివేశారు. దుకాణాలను మూసివేయించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు చాంద్ భాషా, మద్దిలేటి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అక్షరాస్యతను పెంచాలి

పగిడ్యాల: గ్రామాల్లో నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే బాధ్యత మనందరిపై ఉందని బసిరెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎలీషా బాబు అన్నారు. మంగళవారం ముచ్చుమర్రి గ్రామంలో జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు, మరుగు దొడ్ల నిర్మాణాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమ నిర్వహణ, నిరుద్యోగ భృతి తదితర అంశాలపై గ్రామాల్లో చేసే సర్వే విధానాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేశ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పుల్లయ్య, శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజోలులో విజయవంతమైన దేశ వ్యాప్త సమ్మె

రాజోలు : కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె మంగళవారం రాజోలులో విజయవంతంగా సాగింది. ఈ మేరకు రాజోలు మండలంలోని సిఐటియు బ్యాంకు, వెలుగు సిబ్బంది, అంగనవాడీ వర్కర్లు, ఆర్టీసి కార్మికులు, ఆటో వర్కర్స్ యూనియన్, ఆశ వర్కర్లు,ఎల్ఐసి , సహకార బ్యాంకు ఉద్యోగులు, కౌలు రైతులు రాజోలు తహసీల్దారు కార్యాలయం నుండి సాయిబాబా గుడి వరుకు భారీ ర్యాలీని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తా రాజశేఖర్, కౌలు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి పీతల రామచంద్ర రావు, సిఐటియు నాయకులు కందిగట్ల గిరిజ, కె.గిరిజ, పి.అన్నపూర్ణ, వై రాము వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం

### పెరగాలి : ఏపి స్పీకర్ కోడెల



గుంటూరు : గుంటూరు రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో గుంటూరు పోలీస్ ప్యారెడ్ గ్రౌండ్ లో లాక్‌డ్ హౌస్ సర్విలెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ..

# శ్రీచైతన్య విద్యార్థి దుర్మరణం






కంచికచర్ల జనవరి 8ప్రజాపాలన.కంచికచర్ల జాతీయ రహదారి పక్కన గల శ్రీ చైతన్య స్కూల్ నందు మంగళవారం ఉదయం 10 గంటలకు 8వ తరగతి చదువుతున్న శీలం సాయి బాబా నాగార్జునరెడ్డి వయసు(13) తండ్రి తిరుపతి రెడ్డి చైతన్య స్కూల్ 3వ అంతస్థుల బిల్డింగ్ పైనుండి క్రిందికి పడి అ బాలుడు మ ృతి చెందడంతో అ బాలుడు ను ప్రభుత్వం వైద్య శాలకు తీసుకొని వచ్చి లోపె బాలుడు చనిపోయినాడని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ వాసంతి తెలిపారు.విష యం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి లాల్ సలాం మరి యు సి ఐ టి యు వారు ప్రభుత్వ హాస్పటల్ కు వచ్చి ధర్నా నిర్ణయించారు.వారు మాట్లా డుతూ గత ఆరు నెలల క్రితం చైతన్య స్కూ ల్ కి పర్మిషన్ లేకుండా పాఠశాలలో నడుపు తున్నారని ధర్నా చేయడం జరిగిందని వా రు తెలియజేశారు.సంఘటనా స్థలానికి ఎం ఈఓ చిట్టిబాబు వచ్చి ఈ పాఠశాలకు పర్మి షన్ లు పని సీజ్ చేస్తున్నామని చెప్పి వారు వెళ్ళినారు ఆ తరువాత వెంటనే రెండు రో జుల నుంచి పాఠశాలలో తరగతులు ప్రారం భించారు 8వ 9వ తరగతులకు పర్మిషన్ లే కపోయినా ను స్కూల్ నడుపుతున్న, వెంట నే సీజ్ చేయాలని అనుమతులు లేకుండా నడుపుతున్న చైతన్య స్కూల్ ఫ్రెండ్స్ పాల ను అరెస్టు చేయాలని చనిపోయిన బాలుని కి న్యాయం జరగాలని మ ృతదేహాన్ని వారు తీసుకొని చైతన్య స్కూల్ వద్దకు తీసుకువ చ్చి యజమాని వచ్చేదాకా మేము కదలమ ని భీష్మించుకుని కూర్చున్నారు.మ ృతి చెంది న బాలుని బంధువులు తల్లిదండ్రులు మరి యు ఎస్ఎఫ్ఐ సి ఐ టి యు వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ తెలుగుదేశం వారు అందరూ జాతీ య రహదారిపై ఆ బాలుని మ ృతదేహాన్నితో రాస్తారోకో నిర్వహించారు.తెలుగుదేశం నా యకులు కోగంటి బాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మరియు బంధువులు పాఠ శాల యాజమాన్యంతో చర్చించి సమస్యను ఒక కొలిక్కి తీసుకువచ్చారు. విషయం తె లుసుకున్న వైఎస్ఆర్ సిపి అధికార ప్రతినిధి డాక్టర్ మొండితోక కుమార్ సంఘటన స్థలా నికి చేరుకొని మ ృతదేహాన్ని సందర్శించి మ ృ తుని తల్లిదండ్రులను పరామర్శించారు.వి ద్యార్థి తల్లి దండ్రులు కు న్యాయం జరిగే వర కు ఇక్కడి నుంచి కదలనని అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాల సీజ్ చే యాలని,పాఠశాల కు అనుమతి లేకుండా పర్మిషన్ ఎలా ఇచ్చారని దీనిలో అధికారు లు లోపాలు ఉన్నాయని వెంటనే అధికారు లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై మ ృత దేహంతో ధర్నా లో తల్లిదండ్రులతో పాటు పాల్గొన్నారు. సం ఘటన జరిగిన స్థలానికి డి.ఎస్.పి హరినాథ్ బాబు మరియు నందిగామ రూరల్ సిఐ నం దిగామ సీఐ కంచికచర్ల వీరులపాడు చందర్ల పాడు ఎస్ఐలు అందరూ ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త లు తీసుకుంటూ యాజమాన్యంతో మాట్లా డుతూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాపిక్ ను బైపాస్ కు మళ్లించినారు. విష యం తెలుసుకున్న డీఈవో రాజకుమారి సంఘటనా స్థలానికి చేరుకొని ఎంఈఓ చిట్టి బాబుతో చర్చలు జరిపి స్కూలును సీజ్ చే శారు. తరువాత క ృష్ణా జిల్లా సబ్ కలెక్టర్ మి షా సింగ్ సంఘటనా స్థలానికి చేరుకొని పా ఠశాలను సందర్శించారు విద్యార్థి తల్లిదం డ్రులు కు తగిన న్యాయం చేస్తామని యాజ మాన్యంపై చర్యలు తీసుకుంటామని తెలి పారు. పాఠశాల యాజమాన్యంతో డి.ఎస్ .పి ఎస్ఎఫ్ఐ నాయకులు లాల్ సలాం సిఐ టియు నాయకులు జి ఆర్ క ృష్ణారెడ్డి సిహెచ్ సైదులు వైసిపి అధికార ప్రతినిధి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలుగుదేశం జడ్పిటిసి కోగంటి బాబు చర్చలు జరిపి మ ృ తునికి పాఠశాల ద్వారా 20 లక్షలు ఎక్స్ గ్రేషియా చ్చేందుకు స్కూల్ యాజమాన్యం తో ఒప్పందం కుదిర్చారు.తరువాత బాలు డి మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నం దిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అడుగులో అడుగులు.. అభిమాన సంద్రాలు

పుట్టపర్తి :ఒక్క అడుగు లక్షలాది అడుగులకు స్ఫూర్తినిచ్చింది.ఒక్కడిగా మొదలైన పయనం..జగమంత కుటుంబాన్ని ఒక్కటి చేసింది.అభిమానం గూడుకట్టుకుంటే..అచ్చం వైఎస్ జగన్‌లాగే ఉంటుందనే సత్యం అడుగడుగులో కనిపించింది.అక్కచెల్లెమ్మల ఆప్యాయత. .అన్నదమ్ముల అనురాగం..అవ్వాతాతల మమతానురాగం ..పల్లె ముంగిట్లో పండుగ వాతావరణం..పట్టణాల్లో కోలాహలం.. అన్న రాకఓ సంబరం.చీకట్లను చీల్చుకుంటూ.. కుట్రలకుఎదురొడ్డి నిలుస్తూ..నవోద యానికి నాంది పలుకుతూ..అదిగో జగనన్న..మొక్కవోని ఆశయం దిశగా విజయదుందుభి.

అనంతపురం టౌన్: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర 2017 డిసెంబర్ 4న కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం దాటి జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలంలోని బసినేపల్లి గ్రామంలోకి ప్రవేశించింది. 25 రోజుల పాటు జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో 15 మండలాల గుండా 278.6 కిలోమీటర్ల మేర యాత్ర సాగింది. పాదయాత్ర సాగిన పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తలపించారు. ప్రతి పల్లెలోనూ జగనన్న వస్తున్నాడంటూ ఆడపిల్లలను, బంధువులను ఇళ్లకు పిలిపించుకున్నారు. ఇంటిముందు కల్లాపి చల్లి, ముగ్గులు వేసి రోడ్డుపై బంతిపూలు పరిచి ఘన స్వాగతం పలికారు.

ఆసక్తికరమైన విశేషాలెన్నో.. యాత్రకు ప్రజలతో పాటు అన్ని కులాలు, ప్ర జా సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగసంఘాలు మద్దతు ప్రకటించాయి. హైకోర్టు న్యాయవాదులు చెన్నారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది న్యాయవాదులు ప్రత్యేక బస్సులో వచ్చి గార్లదిన్నెలో జగన్‌ను కలిసి యాత్రకు సంఘీభావం ప్రకటించారు. పుట్టపర్తి నియోజకవర్గం రామాపురంలో రష్యా తో పాటు పలుదేశాలకు చెందిన విదేశీయులు కలిశారు. ప్రతి గ్రామంలో నెలకొల్పిన వైఎస్ విగ్రహాలు చూసి ఆరా తీయగా, ఆ మహానేత గొప్పతనం తెలిసిందని, ఆయన కుమారుడు పాదయాత్ర చేస్తున్నారని తెలిసి చూసేందుకు వచ్చామంటూ జగన్‌తో వారు అన్నారు. ఈ సందర్భంగా వారితో పాటు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్, ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి ఉన్నారు.

పాదయాత్ర కదిరి నియోజకవర్గంలోకి చేరగా నే కళ్యాణ దుర్గం నియోజవకర్గం కుందుర్పికి చెందిన మహిళలు జగన్‌ను కలిసి ఆయన చేతిలో ఓ మూట పెట్టారు. 'ఏంటి తల్లి ఇదీ?'అంటూ జగన్ అడగ్గానే 'అన్నా ఇద్దరమూ కూలి పనికి వెళ్లి దాచుకున్న సొమ్ములో కొంత చిల్లర తెచ్చాం. పాదయాత్ర విజయవంతమయ్యేందుకు మా వంతు భాగంగా ఈ మొత్తాన్ని ఇస్తున్నాం' అని వారు చెప్పగానే ఆ అభిమానానికి జగన్ కళ్లు చెమర్చాయి. శింగనమల నియోజకవర్గంలో క ృష్ణారెడ్డి అనే రైతు కలిసి భారీ ఇత్తడి నాగలి బహూకరించారు. 'సార్! నాకు చదువు రాదు. ఫ్లెక్సీలు వేయించలేను. పేపర్లో ప్రకటనలు ఇస్తే ఆ రోజు తోనే ఆ జ్ఞాపకం పోతుంది. అందుకే ఈ నాగలిని ఇస్తున్నా' అంటూ అతను అభిమానాన్ని చాటుకున్నాడు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2017డిసెంబర్ 21న పుట్టిన రోజు వేడుకలను పుట్టపర్తి నియోజకవర్గంలో జరుపుకోగా.. క్రిస్మస్ పండుగను కదిరి నియోజకవర్గంలో జరుపుకున్నారు.

### మధ్యాహ్న భోజన పథకంలో

## విద్యార్థులకు అందని గుడ్డు

విజయనగరం రూరల్: ప్రభుత్వ పెద్దల కాసుల కక్కుర్తికి విద్యార్థులకు మధ్యాహ్న భోజనన పథకంలో కోడిగుడ్డు అందని పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం ప్రభుత్వ పెద్దలు మధ్యాహ్న భోజన పథకాన్ని కమీషన్లకు ఆశపడి ప్రైవేట్ ఏజెన్సీలకు 20 రోజుల కిందట అప్పగించింది. దీంతో విజయనగరం, నెల్లిమర్ల, డెంకాడ మండలాలను ఒక క్లస్టర్‌గా విభజించి ఆయా మండలాల పరిధిలోని పాఠశాలలకు సదరు ప్రైవేటు ఏజెన్సీ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోంది. ఏజెన్సీ నుంచి పాఠశాలలకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉండడం.. ఆలస్యంగా సరఫరా చేస్తుండడంపై మొదటి రోజు నుంచే విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో డెంకాడ మండలాన్ని తప్పించి విజయనగరం, నెల్లిమర్ల పరిధిలోని పాఠశాలలకే ఏజెన్సీ నుంచి మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ఐదు రోజులు గుడ్డు అందించాల్సి ఉంది. అయితే పది రోజులుగా సదరు ఏజెన్సీ గుడ్డు అందించడం లేదు.ప్రతి రోజూ సాంబారు, అన్నం మాత్రమే సరఫరా చేస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మండిపడుతున్నారు. పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందిస్తామని చెప్పి కేవలం అన్నం, సాంబారు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఉదయం 11 గంటలకు అందించాల్సిన భోజనాన్ని 9.30 గంటలకే పాఠశాలలకు సరఫరా చేస్తుండడంతో చలి గాలులకు అన్నం చల్లబడి నీరుపట్టి మెత్తగా అయిపోతోందని విద్యార్థులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులు అన్నం తినలేకపోతున్నారు. కొంతమంది విద్యార్థులు పూర్తిగా తినకపోగా.. మరికొంతమంది అర్ధాకలితో భోజనాన్ని ముగించేస్తున్నారు. రెండు మండలాల్లో 180కి పైగా పాఠశాలల్లో 20 వేలకు పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం తింటున్నారు. రుచిలేని భోజనం, గుడ్డులేక వారిలో 10 వేల మంది వరకు భోజనం తినకుండా వదిలేస్తున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖాధికారి వివరణ కోరగా కొద్ది రోజులుగా మధ్యాహ్న భోజన పథకంలో గుడ్డు అందించని మాట వాస్తవమేనన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం.

## అనంతపురంలో కార్మికుల సార్వత్రిక సమ్మె

లక్ష్మీనగర్: కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు కార్మిక సంఘాలు ఈరోజు, రేపు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయి. దీనిలో భాగంగా మంగళవారం సీఐటీయూ, ఏఐటీయూసీ తదితర సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాం భూపాల్ రెడ్డి, నగర కార్యదర్శి నాగేంద్ర కుమార్, సీఐటీయూ నగర కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేత నాలు ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపిం చారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి కార్పొరేట్, ప్రైవేట్ వ్యవస్థలకు సొమ్ము కట్టబెడుతున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కేంద్రం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను శాశ్వతంగా గుర్తించాలన్నారు. ఇప్పటికైనా కేంద్రం కార్మికుల సంక్షేమం కోసంచర్యలు తీసుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## విధి నిర్వహణలో తాత్సారం చేస్తే చర్యలు

డీఆర్ఎంకార్యాలయం (గుంతకల్లు) : రైలు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చడంలో సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని డి.ఆర్.ఎం. విజయ్‌ప్రతాప్ సింగ్, ఏడీఆర్ఎం సైమన్ పేర్కొన్నారు. గత నెలరోజుల్లో రైళ్లు, గూడ్స్‌లు ప్రమాదాలకు గురికాకుండా ప్రమాదాలను తప్పించిన, విధులను సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి అధికారులు సోమవారం మ్యాన్ ఆఫ్‌ది మంత్‌గా ఎంపికైన 59 మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. డీఆర్ఎం కార్యాలయంలోని కొత్త సమావేశపు మందిరంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. డివిజన్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగలేదని ఉద్యోగులు విధి నిర్వహణలో ఉదాసీనత చూపకూడదని, మరింత సమర్థవంతంగా పనులు చేస్తూ ప్రయాణికుల నుంచి కూడా ప్రశంసలు అందుకోవాలన్నారు. చక్కగా విధులను నిర్వహిస్తూ ప్రశంసాపత్రాలను అందుకొంటున్న వారిని డీఆర్ఎం అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేషన్ వెంకట్రావు, సీనియర్ డివిజనల్ భద్రతాధికారి శివకుమార్, సెక్యూర్టీ కమిషనర్ పవార్ పాల్గొన్నారు.

## మూర్ఛవ్యాధితో కానిస్టేబుల్ మృతి

రేణిగుంట: రేణిగుంట పట్టణ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్‌కుమార్(33) మూర్ఛవ్యాధితో మ ృతిచెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. సోమవారం ఎప్పటిలాగే విధి నిర్వహణ కోసం ఉదయం రేణిగుంటకు వస్తున్న సమయంలో మూర్ఛ రావడంతో ఒక్కసారిగా కిందపడిపోయాడు. స్థానికులు అతణ్ని ఆస్పత్రికి తరలించే లోపు మ ృతిచెందినట్లు తెలిపారు. మ ృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మ ృతితో రేణిగుంట పట్టణ పోలీసులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

## సాంస్కృతిక సంపదను భావితరాలకు అందించాలి

రాజంపేట: మన సాంస్కృతిక సంపదను భావితరాలకు అందించాలని ఆర్టీసీ జోనల్ మాజీ ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు పేర్కొన్నారు. చంద్రన్న నాటక వారోత్సవాల్లో భాగంగా రాత్రి రాజంపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సినిమాలు, టీవీలు వచ్చాక నాటక కళారంగానికి ఆదరణ తగ్గిందన్నారు. పుల్లంపేటకు మండలం అప్పయ్యరాజుపేట శ్రీక ృష్ణ నాట్య మండలి కళాకారిణులు కూచిపూడి న ృత్యాలతో అలరించారు. కడప గజానన సంగీత నాట్య మండలి వారు శ్రీక ృష్ణ రాయబారం పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.

## నీళ్లు లేవు.. మేత లేదు

సంబేపల్లె: కడప జిల్లాలో కరవుకు దర్పణం పట్టే పరిస్థితి ఇంది. ఇక్కడ నివాసముంటున్న మనుషులకే తాగునీళ్లు లేవు.. ఇక నోరులేని జీవాలకు మేత, నీటి కొరత తీర్చడం గగనమైంది. దీంతో కాపరులు తమ మందలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. సంబేపల్లె మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ మొటుకువాండ్లపల్లె, అన్నప్పగారిపల్లెకు చెందిన గొర్రెల కాపరులు తమ జీవాల పెంపకం భారమవుతోందని వలస బాట పట్టారు. గొర్రెలను మేపేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొండలు, గుట్టలు, మెట్టలు తిరిగినా వాటి కడుపు నిండటం లేదని వారు చెపుతున్నారు.

## కడప కార్పొరేషన్ పరిధిలో వసూళ్లు కాజేసి.. ముఖం చాటేసి..

కడప :కొందరు లీజులో గలీజు వ్యవహారాలు చేస్తున్నారు.. చెల్లింపుల్లో అడ్డదారి రాజకీయానికి దిగారు.. పెద్దతలల అండ చూసుకుని కింది స్థాయిలో చక్రం తిప్పుతున్నారు. అధికారులనూ బెదిరింపులకు గురిచేస్తూ అడ్డదిడ్డంగా అస్మదీయులకు లబ్ధిచేకూర్చేందుకు ఎత్తులేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు నేతలే ఈ వ్యవహారంలో కీలకంగా మారారు. అంతంతమాత్రం ఆదాయం ఉన్న పాలిక ఖజానాకు అడ్డంగా గండికొడుతూ రూ.70 లక్షల మేర చెల్లింపులు చేయకుండా నెలల తరబడి సాగదీస్తుండటం అధ్వానంగా మారింది.. కడప నగరపాలక సంస్థ పరిధిలో ఈ అడ్డగోలు బాగోతం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

రాష్ట్రప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో పుర, నగరపాలికల అభివ ృద్ధికి క ృషి చేస్తోంది. ఆ క్రమంలోనే ఇటీవల 'అడా' ఏర్పాటు ద్వారా ప్రగతికి బాటలు వేస్తోంది. ఆ అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు స్వార్థంతో ఖజానాకు గండిపడే పనులు చేయడం సమస్యగా మారింది. ప్రస్తుతం కడప కార్పొరేషన్ పరిధిలో కొన్ని లీజులకు సంబంధించి చూస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. కడప నగర నడిబొడ్డున ఉన్న వైఎస్ఆర్ ఆడిటోరియం నుంచి పాత, కొత్త మార్కెట్లు, కబేళా.. వరకు కొందరు లీజుదారులు వేలంలో దక్కించుకున్నారు. ఆ నిబంధనల మేరకు నెలవారీగా చెల్లింపులు జరపాలి. ప్రధానంగా అధికార పార్టీకి చెందిన ఓ చోటా నేత మూడు విభాగాలకు సంబంధించి లీజు పర్యవేక్షణ చేస్తుండగా.. ఆయన గత ఐదు నెలల కాలంగా పాలికకు లీజు సొమ్ము చెల్లించడం లేదు. ఇక్కడ అధికారులు ప్రశ్నిస్తే.. పెద్దస్థాయి నేతల పేర్లు చెప్పి బెదిరింపులకు దిగుతున్నారన్నది బహిరంగ రహస్యం. దీంతో నెలల తరబడి రాబాల్సిన మొత్తం ప్రస్తుతం రూ.70 లక్షలకు చేరినట్లు తెలుస్తోంది. అందులో పాత కూరగాయల మార్కెట్‌కు సంబంధించి రూ.58 లక్షలు, వైఎస్ఆర్ ఆడిటోరియానికి రూ.16 లక్షలు, కొత్త మార్కెట్‌కు రూ.90 వేలు, కబేళాకు రూ.లక్ష వరకు బకాయి ఉన్నట్లు సమాచారం. ఇటీవల అధికారులు ఒత్తిడి చేయడంతో కొంతమేర సొమ్ములు పాలికకు చెల్లించినట్లు తెలుస్తుండగా.. మిగిలిన మొత్తం పరంగా ఇబ్బంది ఏర్పడింది. ప్రస్తుతం ఇక్కడ ఎంత బకాయి, చెల్లింపులు జరిగాయన్న దానిపై అధికారుల వద్దే సరైన సమాచారం లేదు. ఈ విషయమై కార్పొరేషన్‌లో ప్రశ్నిస్తే ఎవరికి వారు వంతులేసుకుంటూ వివరాలు చెప్పడానికి విముఖత చూపుతుండటం చూస్తే ఏ రీతిన ఆ చోటానేతకు సాగిలబడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. చెల్లింపులు సరిలేదన్న కారణాన్ని చూపుతూ ఈ ఏడాది ఆరంభం నుంచీ కార్పొరేషన్‌లోని రెవెన్యూ వర్గాలే బాధ్యతలు చూస్తున్నాయి. బకాయిల లెక్కకు పరిష్కారం దొరక్కపోవడం ప్రస్తుతం సమస్యగా మారింది.

**ఇదేం పద్ధతి!**

కార్పొరేషన్ పరిధిలో ఆ మూడింటికి సంబంధించి లీజుకు తీసుకున్న వ్యక్తి అధికార పార్టీకి చెందిన ఓ చోటా నేత కావడంతో ప్రశ్నించలేని విధంగా పరిస్థితి తయారైంది.. బడా నేతలు ఆయనకు అండగా నిలుస్తుండటంతో ఇబ్బంది ఏర్పడింది.